
# పరిపూర్ణత

పాపులూరి శివాజీ



ఓ మహా రచయిత అస్తమయం అవుతున్న వేళ...

ఆ ఇంట్లో ఏ హడావుడీ లేదు. నట్టింట్లో ఏళ్ళ కాలం కిందటి మంచం... ఆ మంచం మీద వెల్లకిలా పడుకుని ఒక్కో శ్వాసకి తన ఆయుః ప్రమాణాన్ని ప్రోది చేసుకుంటున్నాడు పరశురామం.

పక్కనే కన్నీళ్ళతో ఒంటరిగా నిలబడున్న భార్య జానకమ్మని కూర్చోమన్నట్టు పెదవులు కదలాడించాడు. జానకమ్మ మంచానికి దిగువలో కూర్చుంది. రెప్ప వాల్చకుండా అతన్నే చూస్తోంది.

"అబ్బాయిలని కోడళ్ళని పిలిపించ మంటారా...?" అంది బాధగా.

మాట లేదు!

అతడి వణుకుతున్న చేతులు నెమ్మదిగా పక్క కిందికి కదిలాయి. తిరిగి ఆ చేతులు కొన్ని వందల కాగితాల కట్టతోపాటు భారంగా బయటకు వచ్చాయి.

బరువు ఆపుకోలేక ఆ అమూల్య హస్తాల నుంచి జారిపడుతున్న ఆ కట్టని తటాలున అందుకుంది జానకమ్మ లేచి.

పరశురామం ముఖంలో మారుతున్న భావ ప్రకటనల ద్వారా అతడి మనసులో ఆనందం, కృతజ్ఞత చూడగలిగింది జానకమ్మ.

"నాకు తెలుసు జానకం! జీవితకాలం నన్నెంత భద్రంగా చూసుకుంటూ వచ్చావో నా రచనల్ని అంత భద్రంగా చూశావు, గౌరవించావు..." అంటున్నాయి ఆ కళ్ళు.

ఆ కళ్ళ వంకే తదేకంగా చూస్తోంది జానకమ్మ. అవి క్రమక్రమంగా నిద్రలోకి జోగుతున్నట్టుగా అనిపించాయి.

"ఏవండీ! పిల్లల్ని పిలిపించనా?...." మరో మారు అంది.

గది నిశ్శబ్దంగా ఉంది. "ఏవండీ... చిన్నవాణ్ని, పెద్దవాణ్ని, మధ్యవాణ్ని అందర్నీ పిలిపించనా? ఫోన్లు చేస్తానండీ..." జానకమ్మ గుండెల్లో దుఃఖం.

భర్తని అటు ఇటు కదిపింది. వాయుదేవుడూ ఉచ్ఛ్వాస నిశ్వాసల్ని బిగదీసుకున్నట్టు ఆ గదిలో ఎక్కడా గాలి జాడ లేదు.

ఉన్నట్టుండి కెవ్వున అరిచింది జానకమ్మ. ఓ మహా రచయిత అస్తమించాడు. చుట్టు పక్కల

నలుగురూ గుమికూడారు.

"చీమకుక్కాడా హాని చెయ్యనివాడు, స్నేహశీలి, పదిమంది మంచి కోరేవాడు, నిండు పౌర్ణమి కమ్మని చావు..." ఎవరెవరో ఏదో మాట్లాడుకుంటున్నారు.

జానకమ్మ గుండెలు బాదుకుంటోంది.

వెంకటాద్రి నుంచి ఒకళ్ళు, నారాయణాద్రి నుంచి మరొకళ్ళు, కొచ్చిన్ నుంచి తృతీయ పుత్రుడు వారి వారి భార్యా పిల్లల్తో కాస్తంత లేటుగా దిగారు.

కొడుకులు కోడళ్ళని చూసి జానకమ్మ దుఃఖం మరింత పెరిగింది. ఎందరో ఆమెని ఓదారుస్తున్నారు. దూరాన్న ఉన్న దాయాదులు, బంధువులంతా ఆపాటికే వచ్చేశారు.

అందరూ పరశురామంని ఆఖరి చూపు చూశారు. దహన కార్యక్రమాలు పూర్తయ్యాయి. ఆ రాత్రి భారంగా గడిచింది.

* * *

తెల్లవారింది.

ఎక్కడివాళ్ళక్కడ గురకలు పెడుతున్నా జానకమ్మ మాత్రం ఇంకా ఏడుస్తూనే ఉంది. నెమ్మదిగా ఆమె దృష్టి, భర్త ఆఖరి క్షణంలో తనకందించిన పేపర్ల కట్ట మీదికి వెళ్ళింది. జానకమ్మ వాటిని అపురూపంగా అరి చేతుల్లో పొదివి పట్టుకుని తన వడిలోకి తీసుకుని కట్టని విప్పింది.

అందులో మొదటి పేజీలోని అక్షరాల వంక ఆమె కళ్ళు అప్రయత్నంగా కదిలాయి.

"జానకం! సూర్యుడు ఒక దేశంలో అస్తమిస్తున్నాడు అంటే అది మరొక దేశంలో ఉదయిస్తున్నట్టు. మనిషి చావు కూడాను అటువంటిదే.

నేను ఏ క్షణంలో ఈ శరీరాన్ని విడిచి వెళతానో తెలియదు. నాకు ఒక చివరి కోరిక ఉంది. మన కొడుకుల సాయం కోరి నా జీవితకాలం అనుభవాల్ని ఏర్చి కూర్చిన నా ఈ ఆఖరి గ్రంథాన్ని పుస్తక రూపం చేసి నలుగురికి అందుబాటులోకి తేగలవు..."

ఆ వాక్యాలు చదవటం పూర్తయ్యాక జానకమ్మలో అప్పటి వరకు కలిగిన దుఃఖం స్థానే స్వల్ప సంతృప్తి చేరింది. భర్త పోయాక తను గడపవలసిన కాలం భారం కాకుండా భర్త ఉంచిన బాధ్యతకి ఆనందపడింది.


**పరీక్షలు దగ్గర పడుతుంటే గుండెల్లో దడ...**

**వళ్ళంతా వణుకు...**

**చెప్పలేనంత ఆందోళన, డిప్రెషన్, టెన్షన్...**

మీరు 'టాపర్' కాకుండా ఏ

'సైతానులు' అడ్డుపడుతున్నాయి?

**మీ భయాన్ని జయించి**

**అసలు పరీక్షలంటే భయం ఎందుకు?**

**పరీక్షల్లో టాపర్ కావటం ఎలా?**

**'మృత్యుమృదంగం' వంటి నవలల ద్వారానే కాకుండా 'లైఫ్ మేనేజ్‌మెంట్', 'థింక్ బిగ్' వంటి పర్సనాలిటీ డెవలప్‌మెంట్ పుస్తకాలు రాసి తెలుగు, కన్నడ భాషల పాఠకుల హృదయాల్లో సంచలనం సృష్టిస్తున్న సెన్సేషనల్ రచయిత**

**ఆదెళ్ళ శివకుమార్**

ప్రత్యేకంగా **ప్రియదత్త** పాఠకుల కోసం రాస్తున్న

మీ వ్యక్తిత్వాన్ని పరిమళింపజేసే

ధారావాహిక

త్వరలో.... అతి త్వరలో....




"పెళ్ళి"కి షామియానాలెందుకు?

బంధుమిత్రులు "పిచ్చాపాటీ" మాట్లాడుకోడానికి!

✳ ✳ ✳

"పలుకుబడి" దేనికి?

"పనులు" సాధించుకోడానికి!

✳ ✳ ✳

"నాట్య ప్రదర్శనలు" ఎందుకు?

"ఒంపుసొంపులు" చూసి "లొట్టలు" వెయ్యడానికి!

✳ ✳ ✳

మగువలు "మల్లెపూలు" ధరిస్తారు దేనికి?

మనసుపడ్డవాడిని మత్తెక్కించడానికి!

✳ ✳ ✳

"నిజం" చెబితే నమ్మనిది ఎవరు?

"గిట్టనివాళ్ళు"!

✳ ✳ ✳

"ఆపరేషన్లు" దేనికి?

"శవాలు" సప్లయి చెయ్యడానికి!

✳ ✳ ✳

మనకు "రామరాజ్యం" ఎప్పుడు వస్తుంది?

"సూర్యుడు" "పడమర" దిక్కున ఉదయించినపుడు!

✳ ✳ ✳

"జన్మభూమి"కి అలంకారాలు?

తట్టా, బుట్టా, పలుగూ, పారా!

✳ ✳ ✳

"టెలిఫోన్ శాఖ" దేనికి?

నెలకోసారి రోడ్లు తవ్వడానికి!

✳ ✳ ✳

"కలెక్షన్"కు స్నేహితుడెవరు?

"కరెప్షన్"!

తన భర్త ఆఖరి కోరిక తీర్చటానికి ఆ క్షణంలోనే కంకణం కట్టుకుంది.

ఈ విషయం కొడుకులతో చర్చించాలనుకుంది.

✳ ✳ ✳

జానకమ్మ ముగ్గురు కొడుకులు వారి వారి భార్యలతో ఏకమై ఆ గదిలో చర్చించుకుంటున్నారు.

"ఇంతకీ పెద్ద కర్మ ఎప్పుడంటారు?..." అందరికంటే చిన్నవాడు అన్నాడు.

"మీ ఇష్టం.. మీరెప్పుడంటే అప్పుడు..." పెద్ద కొడుకు అన్నాడు తనదేం లేనట్టు.

"మా వారు పనిచేసే కంపెనీలో లీవులు పెద్దగా దొరకవండీ... పైగా ఈ పల్లెటూళ్ళో దోమల మధ్య ఎక్కువ రోజులు గడపటం కూడా కష్టమే... పదకొండో రోజునే ముగిస్తే పోలా..." మధ్య కొడుకు భార్య అందుకుంది వెంటనే.

ఆ సూచన అందరికీ నచ్చి అదే ఖరారు చేశారు.

ఇక మిగిలిందల్లా ఖర్చు ఎవరు భరించాలన్నదే...

మొత్తం ఖర్చు లెక్కగట్టి డివైడెడ్ బై త్రీ చేస్తే పోలా అన్న ఆలోచన అందరికీ కలిగింది. కాని, పైసలుకి టైటుంది పరిస్థితులు బాగోలేవంటూ ఎవరికి వారు ముఖం చాటేశారు.

"అందరూ తోకముడిచేస్తే కర్మ గడిచేదెలా...?" అంటూ పెద్ద కుమారుడు మండిపడ్డాడు.

వాద ప్రతివాదాలు జరిగాయి.

"ఇంకా అమ్మ మిగిలివున్నది... అప్పటి పూర్తి ఖర్చు తామొక్కళ్ళే భరిస్తామంటూ ఎవరికి వారు విడివిడిగా వాగ్దానాలు విసిరారు.

పక్క నుండి ఇదంతా వింటున్న జానకమ్మ చేతిలో కాగితాల కట్ట బరువుగా అనిపించింది. ఆలోచన మార్చుకుని వెనక్కి మళ్ళింది. నట్టింట్లో భర్త మంచం దగ్గరికి వచ్చింది. ఏళ్ళ నాటి మంచం అది... ఖరీదైన కలప పెట్టి పొందికగా చేయించింది.

దూరంలో మూలన బీరువా... దాన్నానుకుని భోషాణం... అవీ కలపతో చేయించినవే. ఆ మాటకొస్తే ఇల్లంతా కలపే.

తనకి ఆఖరుగా మిగిలిన ఆస్తి అది.

వాటన్నిటినీ మార్చిమార్చి చూస్తూ ఏదో తోచినట్టుగా జానకమ్మ తేలిగ్గా ఊపిరి పీల్చుకుంది.

✳ ✳ ✳

మరునాడు తెల్లవారింది.

కాని, అది గత రోజు అంత ప్రశాంతంగా కాదు. ఏవో మోతలు వినిపిస్తున్నాయి. వేటినో విరగదీస్తున్నట్టుగా వుంది. ఒకదానికొకటి మోటిస్తున్నట్టుగా వుంది.

"ఎవరది? ఏం చేస్తున్నారక్కడ?" జానకమ్మ కళ్ళు తెరిచింది. జరుగుతున్న దృశ్యం చూసి గుండె చెదిరింది.

ఇంటి ముందు ఏదో వాహనం నిలబెట్టి వుంది. ఇంట్లో కలప వస్తువులన్నీ పనిమనుషుల చేత ఆ వాహనంలోకి తరలించబడుతున్నాయి. ముగ్గురు కొడుకులు వారి భార్యలతో సహా దగ్గరుండి ఆ పనులు నెరవేరుస్తున్నారు.

జానకమ్మకి మరోమారు దుఃఖం కట్టలు

తెంచుకుంది.

ప్రమాదంలో ఇరుక్కున్నప్పుడు, ప్రాణం పోతున్నప్పుడు కలిగిన తెగింపులా ఒక్క ఉదుటున వెళ్ళి గుమ్మానికి అడ్డంగా నిలబడింది.

"ఇలా జరగటానికి వీల్లేదు..." నూతిలో నుంచి వచ్చినట్టుందామె స్వరం.

"కథలు, కవితలంటూ వున్న ఆస్తి మొత్తాన్ని తగలేశాడు మా అయ్య. పెళ్ళిళ్ళు చేసుకుని ఏదో మాకున్నంతలో స్థిరపడ్డాం అన్న మాటే గాని చిల్లిగవ్వయినా మాకు ఇచ్చారా...! పోనీ చేసే పనైనా సక్రమంగా చేశాడా అంటే అదీ లేదు. తోటి రచయితలంతా పాపులర్ రచనలు, సినిమా కథల్లాంటివి అందించి లక్షలు సంపాదిస్తే ఈయనగారు మాత్రం సమాజ శ్రేయస్సు, అభ్యుదయ భావాలు, వాగు వొడ్డు అంటూ వీరకంకణం కట్టుకుని ఏం ఉద్ధరించాడు? తనని తాను తగలబెట్టుకోడానికి సరిపోయినంత సంపాదన లేదు. ఇంటి నిండా చిత్తు కాయితాలు, పిచ్చి రాతలు తప్ప ఒక విలువైన వస్తువు కూడా లేదు. చివరికి ఇవి కూడా దక్కకుండా చేయటానికి, ఇవేం మా సొంత ఉపయోగం కోసం అమ్మడం లేదు. ఆయనగారి పెద్ద ఖర్మ కోసమే...".

కడుపులో చాలా కాలం నుంచి దాచిన మంటనంతా వెళ్ళగక్కారు ముగ్గురు కొడుకులు.

జానకమ్మ గొంతు మూగబోయింది. గుమ్మం దగ్గర జారగిలబడుతున్నదల్లా నిలదొక్కుకుని తిరిగి నట్టింట్లోకి చేరింది.

✻ ✻ ✻

పెద్ద కర్మ అయ్యింది. ఏదో పెద్ద భారం దిగిపోయినట్టుగా కొడుకులు చేతులు దులుపుకున్నారు.

"మీ అమ్మకేం... బానే వుందిలే... అంతగా కాళ్ళు చేతులు పడిపోయినప్పుడు ఎవరో ఒకళ్ళం సాకుదాం..." అంటూ భర్తలకి జానకమ్మ గురించి సర్దిచెప్పుకున్నారు కోడళ్ళు.

సూట్‌కేసులు సర్దుకున్నారు.

ఒక్కొక్కరే కదిలిపోతుంటే ఏదో పోగొట్టుకున్నట్టుగా అనిపించలేదు జానకమ్మకి. తన ముందున్న కర్తవ్యమల్లా భర్త ఆఖరి కోరిక తీర్చడం!

చిరు ఆశగా అందర్నీ ఆపి తండ్రిగారి చివరి కోరికంటూ విషయం చెప్పి కొడుకుల్ని ఆర్థిక సహాయం కోరింది. ఎవ్వరూ పట్టించుకోలేదు. మండిపడ్డారు.

'వెళ్ళూ వెళ్తూ కూడా ఏం మిగల్చకపోగా మళ్ళీ ఇదొహటా' అని కోడళ్ళు పెదవులు విరిచారు. జానకమ్మకి తలతీసేసినట్లయింది.

నించున్న చోటునే కూలబడి ఆలోచిస్తోంది. తీవ్రంగా ఆలోచిస్తోంది. తలబద్దలయ్యేలా ఆలోచిస్తోంది. కాసేపటికి ఆమె ఆలోచనలు ఒక కార్యరూపం దిద్దుకున్నాయి.

✻ ✻ ✻

పరశురామం పేరుతో వెలువడ్డ ఆ పుస్తకం క్రమక్రమంగా పాఠకుల్ని పెంచింది.

తొలినాళ్ళకే ప్రతులు అయిపోయి మలి ప్రచురణకి రూపుదిద్దుకుంది.

అంత మంచి పుస్తకాన్ని వెలుగులోకి వచ్చేలా కృషిచేసిన జానకమ్మకి అంతటా ఆదరణ పెరిగింది. కేంద్ర సాహితీ అకాడెమీ వారు బహుమతి ప్రకటించారు.

అలా జరగటానికి కొద్దికాలం క్రిందట...

✻ ✻ ✻

నిస్సత్తువగా అడుగులో అడుగు వేసుకుంటూ డాక్టర్ రఘురామ్ గదిలోకి అడుగుపెట్టింది జానకమ్మ.

"డాక్టరుగారూ! కళ్ళుగానీ, కిడ్నీలు గానీ, గుండె గానీ మీ యిష్టం. నా శరీరంలో ఏ భాగం ఇమ్మన్నా ఇస్తాను.." అంటూ తన ఆశయం వివరించింది.

రఘురామ్ అంతా వినటం ఒక ఎత్తయితే, రచయిత పేరు పరశురామం అని తెలుసుకున్నాక షాకవ్వటం మరొక ఎత్తు.

రాసినది కొన్నే అయినా ఎంతో విలువైన పుస్తకాలు పరశురామంవి. అందుకే ఇప్పటికీ తన మెదడులో చదివిన ప్రతి అక్షరం చెరిగిపోని ముద్రగా మిగిలింది.

ఒక విధంగా అతడి పుస్తకాలు చదివే తను జీవితం పట్ల ఇన్‌స్పైర్ అయ్యాడు. తన జీవితంలో రచయిత పరశురామంని చూడాలన్న బలమైన కోరిక తీరకపోయినా అతడు రాసిన ఓ గ్రంథాన్ని అచ్చు వేయించగలిగే అవకాశం లభించినందుకు ఎంతో సంతోషించాడు.

"మీరే అవయవాలు అమ్ముకోనవసరం లేదమ్మా..." అంటూ ఆమెని తల్లిలా ఆదరించి పుస్తకం వెలుగులోకి తెచ్చే భారం తన మీద వేసుకున్నాడు.

కేంద్ర సాహిత్య అకాడమీ వారు అవార్డు అందజేస్తున్నప్పుడు ఆ విషయమే నిండుసభలో వెలుగులోకి తెచ్చింది జానకమ్మ.

ఆ విలువైన పుస్తకాన్ని ఎందరో చదివి జీవితంపట్ల ఇన్‌స్పైర్ అయ్యారుగానీ, పరశురామం కొడుకులు మాత్రం తల్లి అవార్డు బహుమతి మొత్తాన్ని అనాథ శరణాలయాలకి అందజేసిందని తెలిసి గుండెలు బాదుకున్నారు.

❋

## నేను చేస్తే...

ఇంతకముందు ఐశ్వర్య, టాబూలు కూడా సౌత్ సినిమాల్లో నటించారు. అలాంటిది నేను చేస్తే తప్పేంటి అంటోంది అమీషాపటేల్. కేవలం సినిమాల్లేక నేను సౌత్ సినిమాల్లో యాక్ట్ చెయ్యడం లేదు. అయినా నటనకు భాషతో సంబంధం ఏమిటి? ప్రతి చిన్న విషయాన్ని చిలికి చిలికి గాలి వాన చెయ్యడం బాలీవుడ్‌లో కొంతమంది పని లేని వారికి అలవాటైపోయింది. నా ఇష్టం వచ్చినట్లు చేసుకొనే హక్కు నాకుంది. అలాంటప్పుడు నాకు నచ్చిన సినిమాలు చేస్తాను. అనవసరంగా కామెంట్ చేసే వాళ్ళను లెక్క చెయ్యను అని రుసరుసలాడింది.

